


# నవభూమి

## జిల్లా అనుబంధం

15 ఫిబ్రవరి,2025 శనివారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


## ఆర్థిక స్వతంత్రతతోనే

# మహిళా సాధికారత

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలి
- వ్యాపారవేత్త ఆలోచనా ధోరణి మహిళలు అలవర్చుకోవాలి
- వ్యాపార నైపుణ్య శిక్షణా శిబిరాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలి
- గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 14:** ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని 5 నియోజకవర్గాల గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి చిన్న తరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధిపై స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక బలం, ఆర్థిక స్వతంత్రత ఉంటేనే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు బాగుపడతాయని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు కూడా ఎదిగేందుకు నమ్మకం ముందు తరాలకు వస్తుందని అన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, ప్రారంభంలో మనకు వంద రకాల



సందేహాలు, భయాలు ఉంటాయని వీటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు. వ్యాపారాలు ఒకే రోజు విజయవంతం కావని, వ్యాపారాలు నడపడంలో నేర్పు, ప్రణాళిక ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఏ వస్తువు అధికంగా వ్యాపారం అవుతుంది, ప్రస్తుతం ఉన్న మార్కెట్ పరిధిలో వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలి, మన లాభం మార్జిన్ ఎంత ఉంటుంది వంటివి ఆలోచించి అడుగు వేయాల్సి ఉంటుందని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో కష్టమర్ల ఆలోచనా సరళిని పరిశీలించి మన వ్యాపారాలు ఉండాలని అన్నారు. ఏ వస్తువుల విక్రయం వల్ల మనకు అధిక లాభం, వ్యాపారం అవుతుందో గమనించి జాగ్రత్తగా చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే ఆలోచన ఉండవద్దని అన్నారు. చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక ఉదాహరణలు మన ముందు ఉన్నాయని అన్నారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప దేశాలలో మన భారతదేశం ఒకటని, ఇందులో మతాలు, కులాలకు అతీతంగా మహిళలు కొంతమేర వెనుకబడి ఉన్నారని, సమాజంలో 50 శాతం ఉన్న జానాభా వర్క్ ఫోర్స్ లో రాణించకపోతే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మహిళలు సరైన అవకాశాలు లేక వెనకబడి ఉన్నారని, వారికి అవకాశాలు వస్తే అద్భుతంగా రాణించే క్షమత వారికి ఉందని అన్నారు. ఒక మహిళ అభివృద్ధి చెందితే కుటుంబం మొత్తం అభివృద్ధి



చెందినట్లు అవుతుందని, ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీ ధైర్యానికి, మీకు, మేము అండగా ఉంటూ, మీకు కావల్సిన సహకారం అందిస్తామని అన్నారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏ.ఎల్.ఈ.ఏ.పి) స్కిల్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళలకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకొని పైకి ఎదగాలని అన్నారు. తల్లిగా పిల్లలను ఎలా జాగ్రత్తగా పెంచుతారో, అదే రీతిలో మన వ్యాపారాలను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించి దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సంపూర్ణ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం గ్రామీణ వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, ఏ.ఎల్.ఈ.ఏ.పి. విజయవాడ రీజినల్ మేనేజర్ సునీత, ఐ.ఓ.ఎల్. ట్రైనర్ శివ నారాయణ, సి.హెచ్. రవీందర్, హైదరాబాద్ సేర్ఫ్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రొంపేడు హాస్టల్ కలెక్టర్

# ఆకస్మిక తనిఖీ

- విద్యార్థినీలతో ముచ్చటించిన కలెక్టర్ జితేష్ వి పాటిల్
- ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కష్టపడింది
- ఏ సమస్య ఉన్నా తనకు చెప్పాలన్న కలెక్టర్
- ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థినీలు







**ఇల్లెందు ఫిబ్రవరి 14 నవభూమి ప్రతినిధి:** ఇల్లందు మండలం రొంపేడు గ్రామం గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలతో ముచ్చటిస్తూ వారికి అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్ హాల్, క్లాస్ రూమ్, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను తనిఖీ చేసి సమస్యలను అడిగి స్వయంగా రాసుకున్నారు. ఈ తనిఖీలో భాగంగా తరగతి గదిలో విద్యార్థినీలతో మమేకమై విద్యార్థులు ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా? మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? మోనూ ఎలా ఉంది? అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థినీలు చదువుపై శ్రద్ధ చూపి ఉన్నత శిఖరాలను అవరోధించాలని, వసతి గృహంలో కానీ పాఠశాలలో కానీ ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని, ఆహారం వన్డే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు. స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీకు వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టుపై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా చదువుకోవటానికి అన్ని సదుపాయాలు కల్పించాలని, దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఇల్లందు తాసిల్దార్ రవికుమార్, హాస్టల్ వార్డెన్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతుల ఏర్పాట్లు

5



# రక్తదాన శిబిరానికి విశేష స్పందన



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 14:** గార్ల జీవంజిపల్లి లో జై భీం యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం అందించేందుకు శుక్రవారం నిర్వహించిన రక్త దాన శిబిరానికి రక్త దాతల నుంచి విశేష స్పందన లభించింది. శిబిరాన్ని గార్ల ఎస్ ఐ షేక్ రియాజ్ పాష ప్రారంభించి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు రక్త దానం చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మండలం పరిధిలోని అయా గ్రామాలకు చెందిన 25 మంది యువకులు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల కు చెందిన ప్రముఖులు జితేంద్ర ఆగర్వాల్, వజ్రం నాగేశ్వరరావు, గిన్నారపు సీతారాములు, విజయ బ్లడ్ బ్యాంక్ వైద్యుడు కూరపాటి ప్రదీప్ కుమార్, టీం సభ్యులు, జై భీం యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# రేపు పదవ తరగతి ప్రతిభా పాటవ పరీక్ష

## ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య




**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 14:** పదవ తరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష ఆదివారం జిల్లా సైన్స్ మ్యూజియం లో నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. ఈ నెల 12న ఖమ్మం జిల్లా వ్యాపితంగా మండల స్థాయిలో ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపిన మొదటి ముగ్గురిని జిల్లా స్థాయికి ఎంపిక చేసామని, అలా ఎంపికైన 6 మంది విద్యార్థులు జిల్లాలలోని 214 పాఠశాలల ప్రతినిధులుగా తమ ప్రతిభ ప్రదర్శించనున్నారని పుల్లయ్య చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. సోమశేఖరశర్మ జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష ను ప్రారంభిస్తారని, ఈపరీక్షకు జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల నుండి ముగ్గురు చొప్పున పాల్గొంటున్నారని ట్రస్ట్ ఛైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పరీక్షకు ఎంపికైన ప్రతి విద్యార్థికి పరీక్ష సామాగ్రి కిట్ తో పాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ బహుకరిస్తామని పుల్లయ్య వెల్లడించారు.

# పెద్దమ్మ తల్లికి ఘనంగా పంచా అమృతాభిషేకం

**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 14 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశపురం జగన్నాపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము ( పెద్దమ్మ గుడి) లో శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి పంచా అమృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళ తాళాలతో దేవస్థాన అర్చకులు భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు కుంకుమ గాజులు హారతి సమర్పించి అనంతరం దేవాలయములోని అమ్మవారి మూల విరాట్ కు పంచా అమృతాలతో అభిషేకం పంచ హారతులు నివేదన నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజినీకుమారి అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



# లక్ష్మీపురంలో రైతులకు అవగాహన కార్యక్రమం



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 14:** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో మామిడి,ఆయిల్ పాము,పట్టుపురుగుల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్ ఆయిల్ ఫామ్ తోటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారి ముత్యాలు పట్టుపురుగుల పెంపకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు.కృషి విజ్ఞాన కేంద్రం వైరా ఉద్యాన శాస్త్రవేత్త డా:వి చైతన్య మామిడి పూత -పిందె సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యం మరియు పోషకాలు ఆవశ్యకత గురించి వివరించారు.మధిర మండల ఉద్యాన శాఖ అధికారి విష్ణు ప్రస్తుతం ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.ఎర్రుపాలెం మండల వ్యవసాయధికారి సాయిశివ మాట్లాడు తూ రైతులు ఉద్యానశాఖ అధికారులు చెప్పిన విధంగా తమ పంటలను కాపాడు కోవాలన్నారు.కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కే రవికుమార్ మామిడిలో ఆశించే చీడపీడలు,వాటి యాజమాన్యం గురించి సమగ్రంగా వివరించారు.పూత - పిందె దశలో ఉన్న మామిడిలోతీసుకోవాల్సిన జాగ్రత్తలు, తేనెమంచు,పురుగు,పిండినల్లి,పొలుసు పురుగు అధికంగా ఉన్న తోటలలో ఇమిడాక్లోప్రిడ్ 0,3 మి.లీ, ంవేపనూనె 2.5 మి.లీ లీటరు నీటికి కలిపి చెట్టుకాండము కొమ్మల నుండి ఆకుల వరకు పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలన్నారు. మామిడి చెట్లకుపాదులు చేసి,చెట్ల మొదలు చుట్టూ పాలిథీన్ పేపర్ అడుగు ఎత్తు వరకు కట్టి దానికి జిగురు పూసి నట్లయితే పిండినల్లి,పిల్ల పురుగులు పైకి పాకకుండా ఆపవచ్చునని తెలిపారు. మామిడి పూత సమయంలో అశించే బూడిద తెగులు,మచ్చ తెగుళ్ళను తగ్గించే నిమిత్తం కార్బండాజిమ్1 గ్రా లేదా 2 మి.లీ. హెక్సాకొనజోల్ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవా లని,మామిడి పండుపై ఈగల్ని తగ్గించే నిమిత్తం మిథైల్ యుజినాల్ ఎరల్ని వాడాలన్నారు.పూత, మొగ్గదశలో 13:0:45 మందు 10 గ్రా. ం 5 గ్రా. యూరియాను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. రాతి మంగు రాకుండా నల్లపూత దశలో తామర పురుగు నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవా లని అన్నారు.పిందె గోళీకాయ దశకు చేరినప్పుడు ఒక తేలిక పాటి తడి ఇవ్వడం ద్వారా కాయ బాగా పెరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారులు, రైతు సంఘం నాయకులు,రైతులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడి ఎన్నిక ఏకగ్రీవం

■ నూతన అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ (గోవింద్)



**అశ్వారావుపేట రూరల్ ఫిబ్రవరి 14 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష ఎన్నికలో సభ్యులందరూ కలిసి తమ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్షన్ ఆఫీసర్ కె రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలో అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ (గోవింద్), కార్యదర్శిగా మోర్ల దుర్గారావు గౌడ్, ఉపాధ్యక్షుడుగా ఆరేపల్లి రామగౌడ్ ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో అశ్వారావుపేట పట్టణ గౌడ పెద్దలు ఆరేపల్లి సాంబశివరావు, నాయుడు శ్రీను, ఆరేపల్లి సత్యనారాయణ, ఆరేపల్లి కొండయ్య, బుర్ర నాగరాజు, పి మురళి, బి అంజయ్య, బి వెంకన్న బాబు, కల్లుగీత వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడుగా ఎన్నుకున్న ఆరేపల్లి గోవింద్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన అవకాశాన్ని పెద్దల సహకారంతో, తోటి సభ్యుల సహకారంతో కలిసి పని చేస్తానని, తమ సంఘం పరిధిలో ఉన్న కల్లు గీత వృత్తి దారులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అమలకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట పట్టణ గౌడ పెద్దలు మాట్లాడుతూ కల్లుగీత వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైనా ఉంటే తమ నూతన అధ్యక్షుడికి తెలియజేయాలని కోరారు. పట్టణంలో తాటి చెట్లు కనుమరుగవు తున్న నేపథ్యంలో కల్లుగీత వృత్తిదారులకు ప్రభుత్వం తాటి చెట్లు పెంచుకోవడానికి స్థలం కేటాయించాలని, అలాగే 50 సంవత్సరాలు దాటిన కల్లుగీత వృత్తిదారులకు పెన్షన్ అమలు చేయాలని, చెట్టు మీద నుండి కింద పడ్డ కల్లుగీత వృత్తిదారులకు హాస్పటల్ కి అయ్యే ఖర్చు, సహజ మరణంకి కూడా బీమా కల్పించాలి అని ఈ సందర్భంగా తెలియజేశారు.

# విద్యార్థులతో 17న వేమన శతక పద్య గళార్చన

■ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా కరపత్ర ఆవిష్కరణ



**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 14 :** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా వేమన శతక పద్య గళార్చన అక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆశా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో ఆవిష్కరించారు.

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో వేమన శతక పద్య గళార్చన ముందస్తు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ, బి.మధుసూదన రాజు, పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు .తెలుగు ప్రజలకు విలువైన కానుకగా శతకాన్ని రచించిన ప్రజాకవి వేమనకు,ఆ శతకాన్ని సమాజం గుర్తించేలా వెలుగులోకి తెచ్చిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ లకు నివాళి ఘటిస్తూ శతక పద్య గళార్చన విద్యార్థులచే నిర్వహింప చేస్తున్నట్లు వారు తెలిపారు. షుమారు 200 మంది విద్యార్థులు వేమన శతకాన్ని కంఠస్థం చేసి అందరూ ఒకేసారి సామూహిక పద్య పఠనం చేస్తారని వివరించారు. ఫిబ్రవరి 17 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఈ కార్యక్రమం ప్రారంభ మవుతుందని తెలిపారు.గార్లపాటి పాపాచలం,బొల్లేపల్లి సత్యనారాయణ రాజు స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఆషా స్వచ్ఛంద సంస్థ, లైవ్ స్వచ్ఛంద సేవా సంస్థ, సృజన సాహితీ సమాఖ్య,మండల విద్యాశాఖల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్,చల్లగుళ్ళ నరసింహారావు, కమాల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ఐక్య సంఘం ప్రత్యేక సమావేశం



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 14:** ఎర్రుపాలెం మండల శాఖ ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మస్జీద్ నందు మస్జీద్ అధ్యక్షులు జనాబ్ షేక్ ఇస్మాయిల్ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ కోశాధికారి జనాబ్ షేక్ నాగుల్ మీరా,సభ్యులు షేక్ మహబూబ్ సుభాని, షేక్ శభాష్, జానీ, బాజీ, షరీఫ్, మౌలాలి,శంషుద్దీన్,నౌషద్ అహ్మద్, ఖాజా మొహినుద్దీన్, మౌలాలి, జానీ, అష్రఫ్, షేక్ సమీర్, గ్రామ పెద్దలు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని హైదరాబాద్‌లో సదస్సు



**ఆళ్లపల్లి ఫిబ్రవరి 14 నవభూమి:** రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీలని అమలు చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ, ప్రభుత్వం మాటలు చెప్పి ప్రజలను మోసగించి గద్దె ఎక్కిన తర్వాత ప్రజలకు చేసింది ఏమీ లేదని న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుగులోత్ రామచందర్ డిమాండ్ చేస్తున్నారు. 16న జరిగే హైదరాబాద్ లో సదస్సుకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంచందర్, గోగ్గోల పాపారావు తదితరులు పాల్గొన్నారు

## పేరుకే కల్లూరు ఏసిపి...
## కార్యాలయం మాత్రం సత్తుపల్లి
### విడ్డూరంగా ఉందంటున్న జనం
### కార్యాలయం కల్లూరుకు మార్చండి

**కల్లూరు, నవభూమి, ఫిబ్రవరి 14:** కల్లూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసేందుకు, ఉండాల్సిన నియమ నిబంధనలను సరిచూసుకొని, ఉన్నతాధికారులు పరిశీలించి ఆదేశించిన తర్వాత కల్లూరు రెవెన్యూ డివిజన్ గా ప్రకటించారు. వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు సత్తుపల్లి ( 6) మండలాలను కలుపుతూ 9 సంవత్సరాల క్రితం రెవెన్యూ డివిజన్ కేంద్రం ఏర్పడింది. ఆరు మండలాల ప్రజలకు కల్లూరు సమ దూరంలో కేంద్రంగా ఉంటుందని అధికారులు నిర్ణయించి, రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేశారు. కానీ ఆనాటి నుంచి పేరుకు మాత్రం కల్లూరు ఏసీపీగా నామకరణం చేసి, కార్యాలయం సత్తుపల్లిలో ఉండడం విడ్డూరంగా ఉందంటూ ప్రజల నుంచి తీవ్ర విమర్శలు విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి. ప్రభుత్వాలు మారినా, ఆర్డీవో కేంద్రానికి రావాల్సిన అనుబంధ కార్యాలయాలు మాత్రం రావటం లేదంటూ ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, డివిజన్ కేంద్రంలో ఉండాల్సిన కార్యాలయాలను ఒక్కొక్కటిగా ఏర్పాటు చేయాలని, ఏసీపి కార్యాలయం



కల్లూరులో ఏర్పాటు చేయాలని, కల్లూరు మండల, డివిజన్ లోని పలు మండలాల ప్రజలు కోరుతున్నారు

## ఎంఈఓ స్వామి ఆద్వర్యంలో ఇల్లెందులో ప్రారంభమైన
# పదో తరగతి అంతర్గత మూల్యాంకన పరిశీలన









**ఇల్లెందు రూరల్ ఫిబ్రవరి 14 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు మండల విద్యాశాఖ అధికారి స్వామి ఆద్వర్యంలోని ఎనిమిది మంది సబ్జెక్టు నిపుణుల బృందం మండలంలోని వివిధ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు సంబంధించిన 20 మార్కుల అంతర్గత మూల్యాంకనాన్ని శుక్రవారం పరిశీలించారు. ఎంఈఓ స్వామి టీం లీడర్ గా ఒక బృందం కొన్ని పాఠశాలలను, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ రాంబాబు బృందం మరికొన్ని పాఠశాలలను పరిశీలించారు. ఎంఈఓ స్వామి బృందం గర్ల్స్ హైస్కూల్, చల్లసముద్రం హైస్కూల్, చెన్నంగలగడ్డ ఆశ్రమ ఉన్నత పాఠశాల, విశ్వశాంతి విద్యాలయం ముకుందాపురం పాఠశాలలను సందర్శించారు. మార్చి 21 నుండి జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు 80 మార్కులకు ఉంటుంది. మరో 20 మార్కులు విద్యార్థులు తయారు చేసే ప్రాజెక్టుల ద్వారా కలపనున్నారు. శుక్రవారం వివిధ పాఠశాలలను సందర్శించి నాలుగు ఫార్మేటివ్ అసెస్మెంట్ లను పరిశీలించిన బృందం తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇదే విధంగా మార్చి 21 నుండి జరిగే పబ్లిక్ పరీక్షల్లోనూ మంచి మార్కులు సాధించాలని ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను ఆశీర్వదించారు. ఎంఈఓ స్వామి టీం లీడర్ గా ఉన్న బృందంలో అనిమేలియా (తెలుగు - శుభాష్ నగర్), ఈ. లాలు (హిందీ - మెయిన్ రోడ్), కర్లపుడి సైదులు (ఇంగ్లీష్ - చల్లసముద్రం), డి. వెంకటేశ్వరరావు (గణితం - మెయిన్ రోడ్), ఎంవీ సుబ్బారెడ్డి (ఫిజిక్స్ - సుభాష్ నగర్), ఎన్. రామకృష్ణ (బయాలజీ - జెబిఎస్), ఎం. లింగా (సోషల్ - కొమరారం) ఉన్నారు. ఈనెల 17, 18 తేదీలలోనూ ఈ రెండు బృందాలు మిగిలిన పాఠశాలలను సందర్శించి పరిశీలించనున్నారు. ఇల్లెందు మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు, ఆశ్రమ పాఠశాలలు కలిపి మొత్తం 26 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి.

# ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించండి

**జూలూరుపాడు, ఫిబ్రవరి 14 (నవభూమి ప్రతినిధి)** నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ శాసనమండలి బి జె పి అనుబంధ ఉపాధ్యాయ అనుబంధ సంఘం అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ పిలుపునిచ్చారు. శుక్ర వారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ శాసనమండల అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి పార్టీ సిద్ధాంతాల పట్ల అంకితభావం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నారని రాష్ట్రంలో జరిగే మూడు ఎం ఎల్ సి ల గెలుపు తో రాష్ట్రంలో బి జె పి పార్టీ రాబోయే రోజులలో



అధికారంలోకి రావటానికి సంకేతమని అన్నారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన కలిగిన పులి సర్వోత్తమరెడ్డిని మొదటి ప్రాధాన్య ఓటుతో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, జిల్లా నాయకులు తెల్లం నరసింహారావు,నున్న రమేష్, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, బిజెపి మండల కార్యదర్శి భూక్య రమేష్, సిరిపురపు గోపాల్ రావు, నర్వనేని కృష్ణ, పురేటి వెంకటేశ్వర్లు,పుల్లారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# పందిళ్ళపల్లిలో ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

**చింతకాని, నవభూమి ,ఫిబ్రవరి 14:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి మున్నేరు పరివాహ ప్రాంతం శ్రీ గంగా గౌరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద శుక్రవారం శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. మున్నేరు పరివాహ ప్రాంతం గంగమ్మ తల్లి నామస్మరణతో మార్మోగింది. వేద పండితులు బోర్ర వాసుదేవా చార్యులు సమక్షంలో ముందుగా యాగ కార్యక్రమం భక్తుల సమక్షంలో వేదమంత్రాల నడుమ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజాక్రతులను చింతకాయల నరేష్- శైలజ దంపతులు కొనసాగించారు. అనంతరం విగ్రహ దాత చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు -స్వాతి దంపతులను వేద పండితులు ఆశీర్వదించారు. భక్తుల కోలాహం నడుమ విగ్రహ ప్రతిష్ట జై గంగమ్మ తల్లి నామస్మరణలతో వైభవంగా జరిగింది. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వత్సవాయి మంగారావు, గ్రామ పెద్దలు వత్సవాయి జానకి రాములు మంగు



ప్రకాష్ లింగం కోటేశ్వరరావు, నంబూరి నాగేశ్వరరావు, బండ్ల రామయ్య కొల్లి నారాయణ ,గుండా సత్యనారాయణ లింగం ప్రభాకర్, మేకల ప్రసాదరావు లింగం వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# 16న టియుసిఐ మహాసభ




**గుండాల ఫిబ్రవరి 14 నవభూమి:** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసిఐ) గుండాల ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16న కొత్తగూడెంలో జరుగు జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం పెట్రోల్ బంక్ ఆటో అడ్డల మీద ప్రచారం నిర్వహించారు, అనంతరం గుండాల ఏరియా అధ్యక్షులు గడ్డం రమేష్, కార్యదర్శి కొమరం శాంతయ్య పాల్గొని మాట్లాడుతూ మహాసభను జయప్రదం చేయాలని, గుండాల ఏరియా పరిధిలో చేస్తున్న అసంఘటితంగా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొంబాయి రమేషు, కోడూరు జగన్, మొక్క, నరీ, పెండకట్ల, రాంబాబు, సాయం రమేష్, గడ్డం సుధాకర్, పాయం నరేష్ తదితరులు పాల్గొన్నారు

# క్రీడల్లో కొత్తగూడెం పాలిటెక్నిక్‌కు పలు బహుమతులు





**కొత్తగూడెం ఫిబ్రవరి 14 నవభూమి ప్రతినిధి:** ఈనెల 11,12వ తేదీలలో రాష్ట్ర స్థాయి క్రీడలు హైదరాబాదు నందు రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగాయి. అన్ని జిల్లాల ప్రభుత్వ పాలిటెక్నిక్ క్రీడాకారులు పాల్గొన్నారు. అందులోనూ స్పోర్ట్స్ లో రాష్ట్ర స్థాయి క్రీడలలో 100 మీటర్ల రన్నింగ్ లో ప్రధమ, 200 మీటర్ల రన్నింగ్ లో ప్రధమ, 400 మీటర్ల రన్నింగ్ లో ప్రధమ, లాంగ్ జంప్ మొదటి స్థానం, డిస్కస్ త్రో ద్వితీయ స్థానం, 4 ఇంటూ100 మీటర్ల రిలే ద్వితీయ స్థానం, బ్యాట్మెంటన్ డబుల్సు బాయ్స్ సెక్షన్ ద్వితీయ స్థానం, బ్యాడ్మింటన్ సింగిల్స్ బాలుర విభాగంలో తృతీయ స్థానం, షార్ట్ పుట్ బాలుర విభాగం మొదటి స్థానం, బ్యాడ్మింటన్ బాలికల ద్వితీయ స్థానం నందు రాష్ట్ర స్థాయి క్రీడలలో విద్యార్థిని విద్యార్థులు బహుమతులను కైవసం చేసుకున్నారు. అథ్లెటిక్స్ విభాగం నందు ఓరల్ ఛాంపియన్షిప్ ను జె .దీక్షిత్ అందుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారావును ప్రిన్సిపాల్ బి .శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించి సన్మానం చేసినారు. విద్యార్థినీ విద్యార్థులను ఫిసికల్ డైరెక్టర్ ను హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్స్, సిబ్బంది అభినందించారు.

# పదోతరగతి ఫార్మేటివ్ ఎస్సెస్మెంట్ పరిశీలన

**భద్రాచలం జనవరి 14 నవభూమి ప్రతినిధి:** దుమ్ముగూడెం విద్యాశాఖ అధికారి ఉత్తర్వుల మేరకు శుక్రవారం ఉదయం నుండి 10వ తరగతి ఫార్మేటివ్ అసెస్మెంట్ పరిశీలన ధ్రువీకరణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పర్ణశాల, మధ్యాహ్నం ఏ జి హెచ్ ఎస్ గౌరారం పాఠశాలను బృందం సందర్శించి పర్యవేక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు టీం లీడర్ బిక్కంటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యవేక్షణలో 10వ తరగతి అన్ని విభాగాలలో ఎఫ్ ఏ 1, ఎఫ్ ఎ 2, ఎఫ్ ఎ 3, ఎఫ్ ఏ 4 విద్యార్థులు సాధించిన మార్కుల పరిశీలన, ధ్రువీకరణ పలు అంశాలపై ఈ బృందం పరిశీలిస్తుంది. అనంతరం ధ్రువీకరణ పత్రాన్ని కూడా అందిస్తుందని టీం లీడర్ తెలిపారు.

అన్ని పాఠశాలలో బృంద పరిశీలన అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య అధ్యక్షతన ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసిన

నేపథ్యంలో మార్చి 21 నుండి జరుగునున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించే దిశగా సమిష్టి కృషి నిర్వహించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. పదో తరగతి పరీక్షల్లో 20




మార్కులు అసైన్మెంట్లకు మిగతా 80 మార్కులు పబ్లిక్ పరీక్షల్లో ప్రశ్నాపత్రాల ద్వారా ప్రశ్నావళి ఉంటుందని టీం లీడర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ టీం నాయకుడిగా బెక్కంటి శ్రీనివాసరావు వ్యవహరించగా టీం సభ్యులుగా చిలకమర్రి శ్రీనివాసు, తోలేం శ్రీనివాసరావు, ఎం మధుసూదన్ రావు, సరోజిని, ఎస్.ఆంజనేయులు, కె శ్రీనివాసరావు, శాస్త్రి గ్రూప్ సభ్యులుగా పరిశీలన ధృవీకరణ నిర్వహించారు

# విధుల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించాలి
- కలెక్టరేట్లో నూతన చాంబర్‌లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, ఫిబ్రవరి 14:** సమర్థవంతంగా విధుల నిర్వహణ చేస్తూ, నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆరు రెవిన్యూ విభాగ పర్యవేక్షకుల కోసం ఏర్పాటు చేసిన



నూతన ఛాంబర్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కలెక్టరేట్ కు ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో వస్తారని, వారి పట్ల చిత్తశుద్ధితో పని చేస్తూ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని, అధికారులు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పని చేయాలని అన్నారు. ఒక దరఖాస్తు పరిష్కారం మన చేతిలో లేని పక్షంలో ఆ సమస్యకు ఎలా పరిష్కారం దొరుకుతుందో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఉద్యోగస్తులకు జిల్లా కలెక్టరేట్ లో అవసరమైన వసతులు ఒక్కొక్కటిగా కల్పించడం జరుగుతుందని అన్నారు. డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ స్టాఫ్ లోని 6 విభాగాల కోసం ఏర్పాటు చేసిన నూతన చాంబర్ లను సద్వినియోగం చేసుకుంటూ ఫైల్స్ క్లీన్ గా సెట్ అప్ చేసుకోవాలని అన్నారు. ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులను నిర్వహించాలని, అనవసరంగా ఒత్తిడికి గురవుతే మన పని తీరుపై ప్రభావం పడుతుందని, ఒత్తిడి లేకుండా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. ఎన్. అరుణ, వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# టియుసిఐ జిల్లా ప్రథమ మహాసభను జయ ప్రదం చేయండి

**జూలూరుపాడు, ఫిబ్రవరి 14 (నవభూమి ప్రతినిధి)-** జిల్లా కేంద్రంలో ఉర్దూ ఘర్ వేదికగా ఆదివారం జరగనున్న ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యూ సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ ను జయప్రదం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు పిలుపునిచ్చారు.శుక్రవారం జూలూరుపాడు మార్కెట్ యార్డ్ లో హమాలీలను,వెంగన్న పాలెం గ్రామపంచాయతీ వర్కర్లను కలిసి ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హమాలీలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జూలూరుపాడు వ్యవసాయ మార్కెట్ పై కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ, ప్రభుత్వం సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. జూలూరుపాడు లో తక్షణమే శాశ్వత వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సౌకర్యాలు కల్పించాలని గోపాలరావు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు నష్టం కల్గిస్తున్న జీవో నెంబర్ 51ని సవరించాలని కోరారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభలలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ఉద్యమ కార్యచరణను రూపొందించనున్నట్లు గోపాలరావు తెలిపారు. ఈ మహాసభలలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య,తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం,రాష్ట్ర సహాయ కార్యదర్శి రామయ్య, మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా భిక్షం తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి బానోత్ ధనవంతరావు,తంబర్ల లక్ష్మి,సోడె నరసింహారావు, బూరం నరసరావు,దొడ్డ ఉదయ్ కుమార్,కాలం ప్రశాంత్,తాటి నవీన్,కల్తీ సాయి,దబ్బా



వెంకన్న, బొప్పిరెడ్డి వంశీ, శ్రీనివాసరావు,కాసిం,సునీత, గురవమ్మ పాల్గొన్నారు

## మైలారం పాఠశాలకు క్రీడా సామాగ్రి





**ఆళ్లపల్లి ఫిబ్రవరి 14 నవభూమి:** ప్రభుత్వ పాఠశాల మైలారం నందు క్రీడా సామాగ్రి పంపిణి కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు ఆధ్వర్యంలో పాఠశాలలో ఆళ్లపల్లి మండల విద్యాశాఖ అధికారి కొమరం శాంతారావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శాంతారావు మాట్లాడుతూ పిల్లలు క్రీడల పట్ల చాలా ఉత్సాహంగా పాల్గొని క్రీడల పట్ల ఎక్కువగా ఆసక్తి చూపి ఆటలాడాలని, ఆటలు ఆడటం వల్ల మానసిక శారీరక ఆరోగ్యం పెంపొందుతుందని, క్రీడల పట్ల ఎక్కువ అభివృద్ధి కలిగి ఉండాలని, ఈ క్రీడలు ఆడడం వల్ల జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో మనం ఎంపికై మన ఊరికి పాఠశాలకి జిల్లాకు మండలాలకు మంచి పేరు తీసుకొచ్చే విధంగా ఉండాలని, చదువు పట్ల ఆసక్తి కనబరిచి ఆటల పట్ల ఎక్కువ ఆసక్తి చూపించాలని, అన్ని విషయాలలో భయం లేకుండా ప్రత్యేక శ్రద్ధతో విద్య నేర్చుకోవాలని సూచించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు మాట్లాడుతూ చదువు క్రీడా మనకు రెండు కళ్ళు లాంటివి అని రెండిటిపట్ల మనం ఎక్కువగా ఆసక్తి చూపించాలని, అన్ని విషయాలలో ముందుండాలని చదువుని కానీ ఆటలు గాని నిర్లక్ష్యంగా ఉండదని మంచి ప్రతిభతో పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి కుమార్, రాజా, అంగన్వాడి టీచర్ బాయమ్మ విద్యార్థులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకుడు

**భద్రాచలం ఫిబ్రవరి14 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ న్యాయవాది ఆ పార్టీ సీనియర్ నాయకులు పడిసిరి శ్రీనివాస్ స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. భద్రాచలం అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన తెల్లం వెంకట్రావు గెలుపులో కీలకంగా వ్యవహరించిన పడిసిరి శ్రీనివాస్ ఎన్నికల అనంతరం నాయకత్వ వైఖరితో నిరుత్సాహంగా ఉన్న విషయం తెలిసిందే. స్థానిక నాయకత్వ వ్యవహార శైలిపై పలుమార్లు జిల్లా రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసిన మార్పు రాకపోవడంతో విసుగు చెందిన పడిసిరి శ్రీనివాస్ శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక సంస్థనికలు కొద్దిరోజుల్లో రానున్న నేపద్యంలో పడిసిరి శ్రీనివాస్ చేరికతో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు



# సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతుల ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- స్టేడియం మరమ్మతులు, అదనపు సౌకర్యాలకు కోసం ప్రతిపాదనలు
- సర్దార్ పటేల్ క్రీడా ప్రాంగణంను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 14:** క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సర్దార్ పటేల్ స్టేడియంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం ను సందర్శించారు. పటేల్ మైదానంలోని స్విమ్మింగ్ పూల్, షటిల్ బాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ శిక్షణ రోప్, జిమ్నాస్టిక్స్ హాల్, లాన్ టెన్నిస్ కోర్టు, ఆర్చరీ కేంద్రం, వాల్ బాల్ కోర్టు, ఓపెన్ జిమ్, నెట్ క్రికెట్ గ్రౌండ్, వ్యాయామ కేంద్రం, నడక మార్గం, ఇన్ డోర్ గేమ్, స్టేడియంలో అవుట్‌డోర్ ప్రాంతాలను కలియతిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రీడాకారులకు మెరుగైన క్రీడావసతులు కల్పించడంతో పాటు సర్దార్ పటేల్ స్టేడియంను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటు, అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, క్రీడావసతుల కల్పనపై సంబందిత అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. క్రీడా అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా చూసి చేపట్టాల్సిన మార్పులు చేర్పులను సూచించారు. ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా ప్రాంగణంను తీర్చిదిద్దాలని, స్టేడియం స్థితిగతులపై మౌళిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, గోడల ఎత్తు పెంపు, కనీస మరమ్మత్తులు తక్షణనమే పనులు చేసేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. దానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రీడాకారుల అవసరాలను గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే లైటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. అనంతరం పోటీ క్రీడలకు శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంకా ఏమీ సౌకర్యాలు కావాలని అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు పౌష్టికాహారం, పండ్లు ఇవ్వాలని, వారికి ట్రాక్ సూట్స్, స్పోర్ట్స్ షూ, అవసరమైన క్రీడా సామాగ్రి అందించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, కోచ్ మతీన్, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.









# దొంగతనాలు నియంత్రించడానికి కమిటీలు వేసుకోవాలి

- ఏఎస్పి విక్రాంత్ కుమార్





**భద్రాచలం ఫిబ్రవరి 14 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం ఏ ఎస్ పి ఆధ్వర్యంలో ఆఫీసు నందు అయ్యప్ప కాలనీ, రెవెన్యూ కాలనీ పెద్దలను పిలిచి మరియు అక్కడ నివసించు మిగతా ప్రజలతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నాయని, వాటిని నియంత్రించాలంటే మీరు కాలనీలలో కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా సిసి కెమెరాలు ప్రతి వీధి కార్నర్లల వద్ద ఏర్పాటు చేసుకొవాలి. అపరిచిత వ్యక్తులు కల్పించినట్లయితే పోలీసు వారికి సమాచారం అందించాలి. దొంగతనాల నియంత్రణలో మీ అందరి సహాయ సహకారాలు అందించాలని, అలాగే సైబర్ నేరములకు గురించి మరియు గంజాయి ఇతరత్రా మారక ద్రవ్యాల గురించి ఇట్టి సమావేశంలో చర్చించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ భద్రాచలం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రమేష్, సిబ్బంది అయ్యప్ప కాలనీ వాసులు, రెవెన్యూ కాలనీ వాసులు పాల్గన్నారు.

# మిర్చి ధర పెంచకుంటే ఆందోళన చేపడతాం: సిపిఎం



**జూలూరుపాడు, ఫిబ్రవరి 14 (నవభూమి ప్రతినిధి)-** మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతును ఆదుకోవాలని లేనిపక్షంలో సి పి ఎం పార్టీ ఆందోళనలు తీవ్రతరం చేస్తామని సి పి ఎం పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్ హెచ్చరించారు. శుక్ర వారం పార్టీ కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల తో మాట్లాడుతూ మిర్చి ధరల క్షీణతపై రైతాంగం తీవ్ర ఆందోళన లో వుందని తెగుళ్ల తీవ్రత వలన తగ్గిన దిగుబడులు, గణనీయంగా పెరిగిన పెట్టుబడుల నేపథ్యంలో క్వింటాకు కనీసం రూ. 25వేలు చెల్లిస్తేనే రైతులకు కొంతమేరకైనా పెట్టుబడులు వస్తాయని అన్నారు. ఈ విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపి మార్క్‌ఫెడ్,నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలని డిమాండ్ చేశారు. ఖమ్మం మార్కెట్ కు లక్షలాది బస్తాల్ ఎర్ర బంగారం పోటెత్తడంతో నాణ్యత పేరుతో క్వింటా రూ. 6-8వేలకే కొనుగోలు చేస్తున్నారని వివరించారు. దిక్కు తోచని స్థితిలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మిర్చి బోర్డు ఏర్పాటు చేసి గిట్టు బాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులు వల్లమల్ల చందర్ రావు,గార్లపాటి వెంకటి,గడిదేశీ కనకరత్నం, ఆనగంటి సత్యనారాయణ,బోడ అభిమిత్ర, పెరుమాళ్ళ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# 15న ఆటో డ్రైవర్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన



**భద్రాచలం ఫిబ్రవరి 14 నవభూమి ప్రతినిది:** ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపట్టనున్నట్టు భద్రాచలం టౌన్ ఆటో జేఏసీ ప్రెసిడెంట్ మర్మం శంకర్ ప్రకటించారు కార్మికులకు నెలకు 12000 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని సమ్మెకు పిలుపునిస్తే మంత్రి పొన్నం ఇంటికి పిలిపించి మాట్లాడారని కానీ నాలుగు నెలలైనా పరిష్కారం చూపించలేదని వాపోయారు ఆటో కార్మికుల ప్రత్యేక కార్పొరేషన్ ద్వారా తక్షణమే కార్మికులకు ఎలక్షన్ మేనిఫెస్టోలో వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాషా, కాకాని సురేష్, అజీమ్ పాల్గొన్నారు

# నేడు ఖమ్మంలో బీఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ కవిత పర్యటన

**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 14:** ఖమ్మం జిల్లాలో తెలంగాణ శాసనమండలి సభ్యురాలు, బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత పర్యటన చేయనున్నారని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అద్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:00 గంటలకు ఖమ్మం సబ్ జైలు నందు బీఆర్ఎస్ నాయకులు లక్కినేని సురేందర్ ను పరామర్శించనున్నారు. ఉదయం 11:00 గంటలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో ఆమె పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2:00 గంటలకు సప్తపది ఫంక్షన్ హాల్ బైపాస్ రోడ్ లో బి.సి రిజర్వేషన్లపై రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొననున్నారు

# ఇంటర్ ముందస్తు ప్రవేశాలు చేస్తున్న కళాశాల పై చర్యలు తీసుకోవాలి




**జూలూరుపాడు, ఫిబ్రవరి 14 (నవభూమి ప్రతినిధి)-** వసంత పంచమి పేరుతో ఇంటర్ లో ముందస్తు అడ్మిషన్స్ చేస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్ డిమాండ్ చేశారు. శుక్ర వారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి ఆయన మాట్లాడారు. వసంత పంచమి పేరుతో ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ముందస్తు అడ్మిషన్లు చేస్తూ సంవత్సరం ఫీజులో కొంత మొత్తాన్ని కట్టించుకొని విద్యార్థులను అక్రమ పద్ధతిలో అడ్మిషన్లు పేరుతో విద్యార్థులను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల ఊబిలో పడి విద్యార్థులు,తల్లిదండ్రులు మోసపోవద్దు అని అన్నారు. అటువంటి చర్యలకు పాల్పడుతున్న కళాశాల యాజమాన్యాల పై కఠిన చర్యలు గైకొని చట్ట ప్రకారం కేసు నమోదు చేసి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ పవన్ కుమార్,ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు శ్రావణ్, చరణ్,మౌనిక,శిరీష తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకుడు



**భద్రాచలం ఫిబ్రవరి14 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ న్యాయవాది ఆ పార్టీ సీనియర్ నాయకులు పడిసిరి శ్రీనివాస్ స్థానిక ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. భద్రాచలం అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన తెల్లం వెంకట్రావు గెలుపులో కీలకంగా వ్యవహరించిన పడిసిరి శ్రీనివాస్ ఎన్నికల అనంతరం నాయకత్వ వైఖరితో నిరుత్సాహంగా ఉన్న విషయం తెలిసిందే. స్థానిక నాయకత్వ వ్యవహార శైలిపై పలుమార్లు జిల్లా రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసిన మార్పు రాకపోవడంతో విసుగు చెందిన పడిసిరి శ్రీనివాస్ శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక సంస్థనికలు కొద్దిరోజుల్లో రానున్న నేపద్యంలో పడిసిరి శ్రీనివాస్ చేరికతో కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు

# డీసీఎం బోల్తా ఘటనపై మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 14:** ముదిగొండ జాతీయ రహదారి పై గ్రానైట్ లోడ్ తో వస్తున్న డీసీఎం బోల్తా పడిన ఘటన పై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రమాదంలో ఖమ్మం కార్పొరేషన్ ఒకటవ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన ఇద్దరు మృతి చెందగా విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు

# సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

## సేవాలాల్ ఉద్యోగసేన రాష్ట్ర కన్వీనర్ భూక్యా బాబులాల్ నాయక్



**ములకలపల్లి ఫిబ్రవరి 14 నవభూమి:** సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని సేవలాల్ మహారాజ్ జీవిత చరిత్రను అందరికీ తెలియజేయాలని ఉద్దేశంతో శుక్రవారం నాడు ములకలపల్లి మండలంలో పూసుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సేవాలాల్ ఉద్యోగసేన రాష్ట్ర కన్వీనర్ టీఎస్టిటిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా బాబులాల్ నాయక్ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థుల కు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి డి ఉదయ చంద్రిక, రెండవ బహుమతి బి బాలాజీ లకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం శ్రీదేవి, సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, బిచ్చ, ఉపాధ్యాయులు ఆదిలక్ష్మి, రమేష్, పిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ ఆర్ఎం చేతుల మీదుగా 2 లక్షల చెక్కు పంపిణీ



**తల్లాడ, నవభూమి, ఫిబ్రవరి 14:** తల్లాడ మండలంలోని ఎస్బిఐ తల్లాడ బ్యాంకు వారు పీఎం ఎస్బిఐ క్లెయిమ్స్ అమౌంట్ ని రెండు లక్షల రూపాయల నీ, నామిని పొ న్య బోయన వెంకటకి ఎస్బిఐ రీజినల్ మేనేజర్ శ్రీ గోపగోని లింగస్వామి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లాడ బ్యాంకు నందు ఇటువంటి కార్యక్రమంలో చేయటంలో తల్లాడ ఎస్బిఐ మేనేజర్ శ్రీయమ్ ఫణి కుమార్. నీ ఆర్ ఎం. అభినందించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముత్తు బిజిలి యోజన కింద ప్రజలకి అవగాహన కల్పించి మండలంలో సోలార్ సిస్టమ్స్ ని చాలా వరకు నెలకొల్పారని, అదేవిధంగా విదేశాలు చదువులకి విద్యార్థులకు చేయూతనందించారని, యాక్సిడెంట్లు పాలసీలను ప్రజలకు అర్ధమయ్యే రీతిలో వారికి చెప్పి పాలసీలు కట్టించి వారి కుటుంబాలకు భద్రత కల్పిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ కే శ్రీనివాస్. అకౌంటెంట్ వై. భీమరాజ్, క్యాష్ ఆఫీసర్ కె వెంకటేశ్వరరావు, క్లర్క్ కె నాగరాజు, మరియు బి సురేష్, ఎస్బిఐ అకౌంట్ హోల్డర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# టీఎన్జీసి నూతన కార్యవర్గం నీలోఫర్ ఆసుపత్రిలో కొత్త నూతన కార్యవర్గం

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, నవభూమి ప్రతినిధి-** టీఎన్జీసి నూతన కార్యవర్గం నీలోఫర్ ఆసుపత్రిలో కొత్త నూతన కార్యవర్గం ప్రెసిడెంట్గా గోపాల్ కృష్ణ సెక్రెటరీగా జోయల్ సీనియర్ అసిస్టెంట్ మిగతా ఆఫీస్ బేరర్స్ గా జనార్ధన్ వీళ్ళందరూ శుక్రవారం నాడు పావని అసిస్టెంట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో.